పింఛన్ల కోసం పడిగాపులు



గత ప్రభుత్వ పాలనలో ఇంటి ముంగిటే సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక సీన్ రివర్స్ అయ్యింది. వృద్ధులు, వికలాంగులు, వితంతువులు పింఛన్ల కోసం పడిగాపులు కాయాల్సి వస్తోంది. మండలంలో 9,509 మందికి రూ.3,96,42,500 విడుదలయ్యాయి. ఇందులో 8936 మందికి రూ.3,71,23,500 పింఛను డబ్బులు పంపిణీ చేశారు. ఎక్కడో ఒక చోటకు పింఛనుదారులను రమ్మని పురమాయిస్తున్నారు. అవస్థలు పడి అక్కడికి చేరుకున్న లబ్ధిదారుల నుంచి బయోమెట్రిక్ వేయించుకుని నగదు పంపిణీ చేస్తున్నారు. ఎండలు తీవ్రంగా ఉండడంతో ఇంటి నుంచి బయటకు రాలేని పండులాకులకు పింఛను సొమ్ముకు కోసం అవస్థలు తప్పడం లేదు. అధికారులు స్పందించి ఇళ్ల వద్ద పింఛను సొమ్ము అందజేయాలని కోరుతున్నారు. - తవణంపల్లె

కూల్.. కూల్‌గా..!



జిల్లాలోనే కాకుండా ఐరాల మండలంలో సైతం ఎండలు మండిపోతున్నాయి. పది రోజుల నుంచి పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండ తీవ్రత నుంచి నుంచి ఉపశమనం పొందేందుకు వివిధ మార్గాలను ఎంచుకుంటున్నారు. వేసవి సెలవులు కావడంతో వయోభేదం లేకుండా స్విమ్మింగ్ పూల్ బాట పడుతున్నారు. వ్యవసాయ బావుల్లో నీరు అడుగంటిపోవడంతో స్విమ్మింగ్ పూల్‌లను ఆశ్రయిస్తున్నారు. మండలంలోని 35 యర్లంపల్లె శివారులోని ఒక రిసార్ట్‌లో చిన్నారులు, పెద్దవారితో స్విమ్మింగ్ పూల్ కళకళలాడింది. చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఇక్కడ ఈత కొడుతూ సేదతీరుతున్నారు. నిర్వాహకులు తక్కు ఫీజు వసూలు చేస్తుండడంతో తల్లిదండ్రులు తమ పిల్లలకు ఈత నేర్పించేందుకు ఆసక్తి చూపుతున్నారు. - ఐరాల

దూకితే.. ఉల్లాసం





వేసవి సెలవుల నేపథ్యంలో గ్రామాల్లో విద్యార్థులు, పిల్లలు బావుల వైపు పరుగులు తీస్తున్నారు. కొంతమంది తాళ్లతో ఈతను నేర్చుకుంటున్నారు. మరి కొందరు సరదాగా బావుల్లో దూకుతూ, ఈత కొడుతూ సేదదీరుతున్నారు.

- గుడిపాల

క్లుప్తంగా

మండల వైఎస్సార్‌సీపీ కమిటీ నియామకం

తవణంపల్లె: వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు తవణంపల్లె మండల కమిటీని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. తవణంపల్లె మండల వైఎస్సార్‌సీపీ వైస్ ప్రెసిడెంట్లుగా పి.స్వరూప్ రెడ్డి, కె.వరప్రసాద్ రెడ్డి, జనరల్ సెక్రటరీలుగా ఎం. ప్రసాద్ రెడ్డి, సి.యుగంధర్ రెడ్డి, జీఎం.జానకిరాం, సి.గుణశేఖర్ రెడ్డి, పి.రవికుమార్‌నాయుడు, కార్యదర్శులుగా బి.బాబు, ఎస్.రెడ్డెప్ప, ఎన్.తారకనాధరెడ్డి, ఎం.దిలీప్‌కుమార్ రెడ్డి, ఎం.బాలప్రసాద్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి.గురునాధం, కె.హరిబాబురెడ్డి, జి.సుందర్‌రెడ్డి, ఎం.కుమార్‌స్వామి, సీ.హరి, ఆర్.గుణశేఖర్ రెడ్డి, ఎస్.భూషణం, కె.మునిచంద్రారెడ్డి, పి.పాడురంగారెడ్డి, పి.సురేంద్రబాబు, ఎం. ఉమాకాంత్, టి.ఈశ్వర్, వి.చిట్టిబాబును నియమితులయ్యారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



విరాళం అందజేస్తున్న దాత కుటుంబ సభ్యులు

కాణిపాకం: కాణిపాకంలోని శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థాన అన్నదాన ట్రస్ట్‌కు నెల్లూరుకు చెందిన విజయలక్ష్మమ్మ గురువారం లక్ష రూపాయల విరాళమిచ్చారు. దాత కుటుంబ సభ్యులకు ఆలయ సిబ్బంది ప్రత్యేక దర్శన భాగ్యం కల్పించారు. తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది కోదండపాణి, రవి తదితరులు పాల్గొన్నారు.

భగవద్గీత ప్రేరణ



భగవద్గీత ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు

ఐరాల: భగవద్గీతకు మనదేశంలో ప్రత్యేక స్థానం ఉందని, కేవలం భారతదేశానికే కాకుండా ప్రపంచానికే ఇది ప్రేరణగా నిలిచిన గ్రంథమని త్రైత సిద్ధాంత, ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక, నెల్లూరు కమిటీ అధ్యక్షుడు సురమౌళి పేర్కొన్నారు. మండలంలోని పాతపాళ్యం, ఒంటివారిపల్లె, రెడ్డివారిపల్లె, పెద్దగొల్లపల్లె, బెస్తపల్లెలో గురువారం బంగారుపాళెం-2 కమిటీ సభ్యులు త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ఆధ్యాత్మిక గ్రంథాలపై ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ- గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో నెల్లూరు కమిటీ సభ్యులు సుమలత, కొండమ్మ, హర్షవర్ధన్, సాయి తేజశ్విని, కిరణ్, గౌతమి, నవ్యశ్రీ, సునీల్, శ్రీదేవి, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి శిబిరంతో విజ్ఞానం



వేసవి విజ్ఞాన శిబిరానికి హాజరైన విద్యార్థులు

ఐరాల: చిన్నారుల్లో విజ్ఞానాన్ని పెంపొందించేందుకు వేసవి విజ్ఞాన శిబిరం దోహదపడుతుందని స్థానిక గ్రంథాలయాధికారి సుజాత అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం విద్యార్థులతో బొమ్మలు తయారు చేయడం, చిత్రలేఖనం, పాటలు పాడటం, క్విజ్, స్పోకెన్ ఇంగ్లిష్, భరత నాట్యంపై శిక్షణ ఇచ్చారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సృజనాత్మకతను పెంపొందించుకోవాలని, ఈ దిశగా వేసవి సెలవుల్లో విద్యార్థులు వేసవి విజ్ఞాన శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తల్లిదండ్రులు తమ పిల్లలను విజ్ఞాన శిబిరానికి పంపాలని కోరారు. కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ రాజశేఖర్ పాల్గొన్నారు.

కార్మిక పక్షపాతి వైఎస్సార్ సీపీ

- డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్
- పార్టీ కార్యాలయంలో మేడే వేడుకలు



ఆటో కార్మికులతో కలిసి కేక్‌కట్ చేస్తున్న చంద్రశేఖర్, చాన్‌బాషా

చిత్తూరు కార్పొరేషన్: కార్మిక పక్షపాతి వైఎస్సార్ సీపీ అని డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్, వైఎస్సార్ ట్రేడ్‌యూనియన్ జిల్లా అధ్యక్షుడు చాన్‌బాషా తెలిపారు. అన్నారు. గురువారం మేడే సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. తొలుత ఆటోడ్రైవర్లతో కలిసి కేక్ కట్ చేసిన అనంతరం జెండా ఆవిష్కరించి మీడియాతో మాట్లాడారు.
కార్మికుల సంక్షేమం కోసం జగనన్న గతంలో ఎన్నో పథకాలను అమలు చేశారని, ప్రస్తుతం కూటమి పాలనలో వారికి మేలును విస్మరించారన్నారు. కార్మిక వర్గానికి ఎటువంటి లబ్ధి చేకూరడం లేదన్నారు. ఎన్నికల హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చకుండా ప్రజలను దగా చేస్తున్నారని విమర్శించారు. ఎక్కడ తప్పు జరిగినా ప్రశ్నిస్తానని ఆర్భాటంగా ప్రకటించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వీటిపై ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు కేపీ శ్రీధర్, గుడిపాల పార్టీ అధ్యక్షుడు ప్రకాష్, మొదలియార్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జ్ఞానజగదీష్, నాయకులు కృష్ణారెడ్డి, ఆను, నౌషద్, ప్రతిమారెడ్డి, కౌసర్, మస్తాన్, సయ్యద్, రాబర్ట్, గిరిధర్‌రెడ్డి, మధురెడ్డి, అప్పాజి, సుదర్శన్, మనోజ్‌రెడ్డి, రాజేష్, రంజిత్, ప్రేమ్, సంపత్, మదన్, భాగ్యలక్ష్మి, హరిషారెడ్డి, కవిత, మురళి, త్యాగ, సయ్యద్, సుబ్రమణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భక్తిప్రపత్తులతో కలశపూజ



హోమం చేస్తున్న అర్చకులు



దేవరకొండపై కలశస్థాపన

బంగారుపాళెం : మండలంలోనిమొగిలి శివాలయ అనుబంధ ఆలయమైన దేవరకొండపై గురువారం కలశపూజ కార్యక్రమం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. పార్వతీ సమేత శ్రీజలకంఠేశ్వరస్వామి దేవస్థానం జీర్ణోద్ధరణ, నూతన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో భాగంగా అర్చకులు ఉదయం గణపతిపూజ, స్వస్తివాచనం, రక్షాబంధన, కలశారాధన, అభిషేకం, శాంతి, సర్వదేవతా, రుద్రహోమాలు, సాయంత్రం గోపూజ, అంకురార్పణ ఇత్యాది వాటిని శాస్త్రోక్తంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠాపన చేయనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, మాజీ ఎంపీపీ సుచిత్ర, జయప్రకాష్, భక్తులు పాల్గొన్నారు.

వసంతాపురంలో 'ఫ్యామిలీ డాక్టర్'



రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ సంధ్య

గుడిపాల: వేసవికాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుడిపాల ప్రాథమిక వైద్యాధికారి సంధ్య అన్నారు. గురువారం వసంతాపురంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు.గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, మధుమేహ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. మంచాన పడ్డ రోగుల ఇంటివద్దకే వెళ్లి చికిత్స చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది చంద్రశేఖర్, జబసెల్వి, సుజిమ, స్వప్న, ప్రవీణ్ పాల్గొన్నారు.

జొన్నగురకల, నలిశెట్టిపల్లెలో..



జొన్నగురకలలో రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ మోహన్‌వేలు

తవణంపల్లె: ప్రజలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తవణంపల్లె వైద్యాధికారి డాక్టర్ మోహన్‌వేలు, వైద్యాధికారి డాక్టర్ కేశవనారాయణ అన్నారు. గురువారం మండలంలోని జొన్నగురకల, నలిశెట్టిపల్లెలో వేర్వేరుగా ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సియోన్‌మలై ఉత్సవాలకు ఏర్పాట్లు



ఉత్సవాలకు ముస్తాబవుతున్న సియోన్‌మలై

గుడిపాల: ప్రతి ఏటా మేలో నిర్వహించే సియోన్ తిరుమలై ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్యదర్శి కరుణాజాన్ గురువారం తెలిపారు. మండలంలోని గట్రాళ్లమిట్ట పంచాయతీలోని సియోన్ మలైలో ఈ నెల 9 నుంచి మూడురోజుల పాటు నిర్వహించనున్న ఉత్సవాలకు ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక నుంచి ఎక్కువ సంఖ్యలో క్రైస్తవ భక్తులు రావడం పరిపాటి. 9వ తేదీ వేలూరు డయాసిస్ ఆధ్వర్యంలో ఉత్సవాలకు ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం క్రైస్తవ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తారు. 10న పలువురు పాస్టర్ల వాక్య సందేశం ఉంటుంది. 11న సైతం వేడుకలు ఉంటాయి. వచ్చే క్రైస్తవులకు మూడు రోజుల పాటు ఇక్కడ అన్నదానం కూడా చేయనున్నట్టు నిర్వాహకులు చెప్పారు.

డివైడర్‌ను ఢీకొని మోటార్ సైక్లిస్టుకు తీవ్రగాయాలు



గాయపడ్డ సురేష్

గుడిపాల: రోడ్డుప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. గుడిపాల ఎస్‌ఐ రామ్మోహన్ కథనం.. యాదమరి మండలం యానాది కాలనీకి చెందిన సురేష్(35) గురువారం రాత్రి ద్విచక్ర వాహనంలో వస్తూ మద్రాస్ క్రాస్ రోడ్డు సమీపంలో ప్రమాదానికి గురయ్యాడు. అదుపు తప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మేడే స్ఫూర్తితో పోరాటం చేద్దాం

- కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- వేడుకల్లో వామపక్షాల నాయకుల విమర్శ



కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా స్టీల్ హమాలీ కార్మికులు రోడ్డుపై వేసిన చిత్రం

చిత్తూరు కార్పొరేషన్ : కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలపై మేడే స్ఫూర్తితో పోరాటాలకు సన్నద్ధం కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు, ఏఐటీయూసీ చిత్తూరు కార్యదర్శి దాసరి చంద్ర పిలుపునిచ్చారు. మేడే సందర్భంగా ఎర్రజెండాలను ఆవిష్కరించి వారు. మాట్లాడారు. ఇక, ప్రకాశం హైరోడ్ సింధు టవర్ ఎదురుగా సిమెంట్ స్టీల్ హమాలీ కార్మికులు రోడ్డుపై వేసిన చిత్రాలు ప్రజలను ఆకర్షించాయి. దేశంలో కార్పొరేట్ శక్తులు, రాజకీయ నాయకులు, సామాన్య ప్రజలను ఏ విధంగా ఇబ్బంది కలిగిస్తున్నారో కళ్లకు కట్టినట్టుగా చిత్రాలు వేశారు. అలాగే చిత్తూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏపీ పీటీడీ ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ వన్ డిపో, టూ డిపో, ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్, ఐఎంఎఫ్ఎల్, సివిల్ సప్లై, జనరల్ హమాలీ, ఫీడ్ హమాలి ఆటో స్టాండ్లలో ఎర్రజెండాలు ఎగురవేశారు. ఫీడ్ హమాలీ వర్కర్స్ యూనియన్ అన్నదానం చేసింది. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి, ఏపీ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.బాలరాజు నాయుడు ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

- సీఐటీయూ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరించి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సభలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తూ, లేబర్ కోడ్లను తీసుకురావడం దారుణం అన్నారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు నాలుగు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జీవీ రమణ, జిల్లా కార్యదర్శి పార్థసారథి మేడే పాటలతో ఉర్రూతలూగించారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేంద్ర, నాయకులు దాసు, బాలసుబ్రమణ్యం, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.



ట్రాన్స్‌కో 1104 ఉద్యోగుల ఆధ్వర్యంలో..

- గాంధీ రోడ్డులో ట్రాన్స్‌కో 1104 యూనియన్ నిర్వహించిన మేడే వేడుకల్లో నాయకులు గోవిందరాజులు, గోవిందన్ మాట్లాడారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కలిసి పోరాడుతామని పిలుపునిచ్చారు. యూనియన్ నాయకులు శ్రీరాములు, సురేష్, చిట్టిబాబు, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

యాదమరిలో..

యాదమరి: మండల కేంద్రంలో వరదరాజ స్వామి ఆటో యూనియన్ కార్మికులు స్థానిక బస్టాప్ వద్ద జెండా ఆవిష్కరించారు. యూనియన్ నాయకులు రాజేంద్ర మొదలియార్, నటరాజ మొదలియార్ మాట్లాడారు. ప్రభుత్వం ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరారు.అనంతరం పేదలకు అన్నదానం చేశారు. యూనియన్ నాయకులు ప్రవీణ్, దినేష్, రఘు,రమేష్ ,దాము, మురళి, మహేంద్ర, జగదీష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బపై అప్రమత్తం



వృద్ధుడికి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ పూర్ణలత

ఐరాల: వేసవిలో ఎండల తీవ్రత దృష్ట్యా వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణలత అన్నారు. గురువారం మండలంలోని ఇరువారంపల్లెలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వాహనంలో రోగులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో గర్భిణులు, బాలింతలు, వృద్ధులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేశారు. వృద్ధులకు వేసవి ఎండల తీవ్రత, వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. గర్భిణులు పండ్ల రసాలు, కొబ్బరి నీళ్లు, నీరు అధికంగా తీసుకోవాలన్నారు. వడదెబ్బ తగిలిన వెంటనే సమీపంలోని పీహెచ్‌సీలో చికిత్స చేయించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పీహెచ్ఎన్ జీవకళ, హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ



అరగొండలో మేడే వేడుకల్లో ఉపాధి కూలీలు

తవణంపల్లె: మండలంలోని అరగొండలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేస్తున్న కూలీలు ఈజీఎస్ ఏపీఓ బాల, అరగొండ పంచాయతీ కార్యదర్శి మురుగేషన్ ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండడంతో ఉదయం 10 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు పనులు చేయాలని, వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

వేసవి శిక్షణా శిబిరం సద్వినియోగం చేసుకోండి

చిత్తూరు కలెక్టరేట్ : వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ-1 సెల్వరాజ్ అన్నారు. గురువారం నగరంలోని బీఎస్ కణ్ణన్ ప్రభుత్వ పాఠశాలలో వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించి ఆయన మాట్లాడారు. వేసవి శిక్షణా శిబిరాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. శిబిరంలో వివిధ అంశాలపై శిక్షణ ఇస్తారన్నారు. జిల్లా బాలభవన్ సూపరింటెండెంట్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, 6 సంవత్సరాల నుంచి 16 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న బాల, బాలికలు ఉచిత వేసవి శిక్షణలో పాల్గొనవచ్చన్నారు. చిత్రలేఖనం, పేపర్ క్రాఫ్ట్, డిజైన్స్, కలరింగ్, థర్మాకోల్ కటింగ్ డిజైన్లపై శిక్షణ ఇవ్వనున్నట్టు చెప్పారు. ఉదయం 7.30 నుంచి 10.30 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి రాత్రి 7.30 గంటల వరకు నిర్వహిస్తామని, విద్యార్థులు చదువుతో పాటు కళలపై ఆసక్తి కలిగి ఉండాలని కోరారు. వేసవి సెలవులను వృథా చేయకుండా శిక్షణ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

వేసవి శిక్షణా తరగతులకు స్పందన



మాట్లాడుతున్న ఉప గ్రంథాలయ అధికారి లలిత

చిత్తూరు కార్పొరేషన్ : జిల్లా కేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతులకు మంచి స్పందన లభిస్తున్నట్టు ఉప గ్రంథాలయ అధికారి లలిత చెప్పారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ తరగతులకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరవుతున్నారన్నారు. కథలు చెప్పడం, పుస్తక సమీక్ష ,యోగ, స్పోకెన్ ఇంగ్లిష్, హ్యాండ్ రైటింగ్ ఇంప్రూవ్‌మెంట్, డ్రాయింగ్‌పై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఆదివారం నుంచి అబాకస్ శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. .విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉపగ్రంథాలయ అధికారి గజేంద్రబాబు,రాజ్ కుమార్, గుణ, ముని, పూర్ణిమ, భాను, తులసి కుమార్, దేవి, సరస్వతి, లవ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే కార్మిక హక్కుల సాధన



తగ్గువారిపల్లెలో సీఐటీయూ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



బంగారుపాళెంలో జెండా ఆవిష్కరిస్తున్న టూవీలర్స్ మెకానిక్స్

బంగారుపాళెం: ఉద్యమాలతోనే కార్మిక హక్కుల సాధన సాధ్యమని పారిశుధ్య కార్మికుల సంఘం అధ్యక్షులు మధు, జిల్లా రైతు సంఘం కార్యదర్శి శంకరన్ అన్నారు. మండలంలోని తగ్గువారిపల్లెలో గురువారం పంచాయతీ, భవన నిర్మాణ కార్మికులు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం నిర్వహించారు. సీఐటీయూ జెండా ఆవిష్కరించి మాట్లాడారు, కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికులు కన్నయ్య, మొగిలమ్మ, చిట్టెమ్మ, బాలాజీ, ప్రభాకర్, దాసు, అల్లా బాషా, భవన నిర్మాణ కార్మికులు షబ్బీర్, సోము, గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు దేవ ఆధ్వర్యంలో, బంగారుపాళెంలో మండల టూవీలర్స్ మెకానిక్స్ యూనియన్ అధ్యక్షులు పురుషోత్తంనాయుడు, షబ్బీర్ మేడే వేడుకలు నిర్వహించారు. కార్మికులు, మెకానిక్స్ పాల్గొన్నారు.

పాఠ్య పుస్తకాలు వచ్చేశాయ్..

గుడిపాల: మండల కేంద్రానికి పాఠ్యపుస్తకాలు వచ్చాయని ఎంఈఓ గణపతి గురువారం తెలిపారు. తొలి విడతగా 8,614 పాఠ్యపుస్తకాలు వచ్చాయని, వీటిని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్టాక్ పాయింట్‌లో భద్రపరచినట్లు తెలిపారు. ఇంకనూ మరికొన్ని పాఠ్యపుస్తకాలు రావాల్సి ఉందన్నారు.